# తపస్వి - క్రీడా/సినిమా

తెలుగు దినపత్రిక

బుధవారం 2026 ఆగస్టు 27

( టీ మీడియా అనుబంధం )





## భారత జాతీయ హ్యాండ్‌బాల్ జట్టులో తెలంగాణ వ్యక్తి

- రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎదగడమే ఒక పెద్ద సవాలు. అలాంటిది తీవ్రమైన పోటీని అధిగమించి భారత జాతీయ హ్యాండ్‌బాల్ జట్టుకు ఎంపికవ్వడం మరింత గొప్ప విజయం కదా. వేలాది మంది క్రీడాకారులను వెనక్కి నెట్టి, ఒక క్రీడాకారుడు ఈ ఘనతను సాధించాడు. ప్రస్తుతం జోర్డాన్‌లోని అమ్మాన్‌లో జరుగుతున్న ఆసియా యూత్ హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌లో అతను భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అతనే మహబూబ్‌నగర్ రూరల్ మండలం, జైనల్లిపూర్‌లోని తువ్వగండ తండాకు చెందిన **ఖత్రావత్ మహేశ్.**



### టోర్నమెంట్లలో ప్రతిభ చాటిన మహేశ్ :

- జట్టు గోల్‌కీపర్‌గా వ్యవహరిస్తున్న అతను అండర్-19 ఎస్‌జీఎఫ్ హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌తో పాటు రెండు రాష్ట్ర స్థాయి పోటీల్లో సాల్గొన్నాడు.
- గుజరాత్‌లోని సోవనసాథ్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీలో తన ప్రతిభను చాటాడు.
- అలాగే రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో జరిగిన అండర్-19 SGF టోర్నమెంట్లలోనూ అద్భుతంగా రాణించాడు.

## అగార్కర్ ఔట్.. గంభీర్‌కి అసలైన మొగుడు వచ్చేస్తున్నాడుగా..



వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్‌కు ముందు టీమ్ ఇండియా చీఫ్ సెలక్టర్‌గా అజిత్ అగార్కర్ పదవీకాలం ముగియనుంది. ఈ సెప్టెంబర్‌తో అగార్కర్ కాలపరిమితి పూర్తి కానుండటంతో, నెక్స్ట్ చీఫ్ సెలక్టర్ ఎవరు అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆశావహులు చాలా మందే ఉన్నప్పటికీ, మాజీ క్రికెటర్ బీసీసీఐ కూడా అగార్కర్ స్థానంలో మాజీ ఆఫ్ స్పిన్నర్ అయిన అశ్విన్‌కు బాధ్యతలు అప్పగించనుందనే వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## చెస్ విన్నర్స్ నిదీష్, యశ్వి





హైదరాబాద్, ఆట ప్రతినిధి : తెలంగాణ అండర్-17 చెస్ చాంపియనషిప్‌లో మాస్టర్ నిదీష్ శ్యామ్యుల్, యశ్వి జైన్ విజేతలుగా నిలిచారు. బాచుపల్లిలోని వికాస్ ది కాన్సెప్ట్ స్కూల్‌లో జరిగిన ఈ టోర్నీలో భాగంగా బాయ్స్ కేటగిరీలో 174 మంది, గర్ల్స్ విభాగంలో 48 మంది తలపడ్డారు.

## ఫైనల్లో ప్రజ్ఞానంద



ప్రతిష్ఠాత్మక గ్రాండ్ చెస్ టూర్ (జీసీటీ)లో భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద ఫైనల్‌కు దూసుకెళ్లాడు. ర్యాపిడ్‌తో పాటు బ్లిట్జ్ గేమ్స్‌లో ప్రజ్ఞా.. 19-9తో విన్సెంట్ కీమర్ (జర్మనీ)పై గెలిచి తుదిపోరుకు అర్హత సాధించాడు.

## ఐటా ఆ ఐదుగురి పేర్లే ఇవ్వలేదు

SPORTS AUTHORITY OF INDIA



ఆసియా గేమ్స్‌లో టెన్నిస్ కోసం ప్రకటించిన ఏడుగురి బృందంలో తెలంగాణ అమ్మాయి, భారత నంబర్ వన్ ర్యాంకర్ యమలపల్లి సహజ సహా ఐదుగురు ప్లేయర్లను తప్పించడంపై వెల్లువెత్తుతున్న విమర్శలపై స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) స్పందించింది. మెగా గేమ్స్ కోసం తమకు భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) నుంచి వచ్చిన ప్రతిపాదనల ప్రకారమే ఎంపిక చేశామని ఒక ప్రకటనలో తెలిపింది. 'మాకు ఐఓఏ నుంచి వచ్చిన ఫైనల్ షార్ట్‌లిస్ట్ మేరకే ప్లేయర్లను ఎంపికచేశాం.'

## క్రితి సనన్ నటించిన రాఖీ యాడ్



ప్రముఖ నటి క్రితి సనన్ నటించిన జ్యువెలరీ బ్రాండ్ జేవా ప్రకటన వివాదానికి దారితీసింది. రక్షాబంధన్ సందర్భంగా రూపొందించిన ఈ యాడ్‌లో క్రితి సనన్ ధరించిన దుస్తులపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను దృష్టిలో పెట్టుకుని పండుగ ప్రకటన రూపొందించాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా చూపించారంటూ సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో 'జేవా' సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ యాడ్‌ను అన్ని మాధ్యమాల నుంచి తొలగించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక ప్రకటనను విడుదల చేసింది.

JEWA JEWELLERY